క్లుప్తంగా

నేడు భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

బొమ్మలరామారం: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసరావు తెలిపారు. ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. అవగాహన సదస్సులో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ హనుమంతరావులు హాజరుకానున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజా ప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఆయన వెంట ఎంఆర్ఐలు వెంకట్ రెడ్డి, నరేష్ ఉన్నారు.

బాధ్యతల స్వీకరణ



సుధాకర్

భువనగిరి : భువనగిరి రూరల్ ఎస్‌హెచ్‌ఓగా సుధాకర్ ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని మీర్‌పేట్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇప్పటి వరకు ఎస్‌హెచ్‌ఓగా విధులు నిర్వహించిన సంతోష్‌కుమార్‌ను సీపీ కార్యాలయానికి అటాచ్ చేశారు.

పోచం కన్నయ్యకు పద్మశాలి సేవా రత్న అవార్డు



అవార్డు అందుకుంటున్న పోచం కన్నయ్య

మోత్కూరు : మున్సిపల్ కేంద్రానికి చెందిన పోచం కన్నయ్యకు పద్మశాలి సేవా రత్న అవార్డు లభించింది. ఆదివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ సర్వీసెస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన అవార్డును హ్యూమన్ ప్రొటెక్షన్ కమిటీ చైర్మన్ కొంపెల్లి సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్నారు. కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్, రమా సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీశైలం

రాజపేట: శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘం సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. అనంతరం సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిన్నం వెంకటరమణ, డైరెక్టర్లుగా ఆడెపు రాజు, చుంచు నారాయణ, పొట్టబతిని వెంకటేశం, బిర్రు బాలకిషన్, గొట్టిపాముల సాయికృష్ణ, స్వర్గం బాలకిషన్, బల్ల కృష్ణ, గర్దాసు శ్రీశైలం, పెంట రమేష్‌లు ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీశైలం, నాయకులు శాలువాతో సన్మానించారు.

ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

భూదాన్‌పోచంపల్లి : ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు అన్నారు. జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ఛలో కలెక్టరేట్ పాదయాత్ర, మహాధర్నాకు సంబంధించి కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు కార్యక్రమంలో నాయకులు బగ్గ లక్ష్మయ్య, వడ్డేపల్లి యాదగిరి, ఉపునూతుల యాదగిరి, చుక్క రజనీకాంత్, ఎలగందుల రాజయ్య, అనసూయ, బిజిలి శ్రీనివాస్, కిషోర్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అగ్నిమాపక వారోత్సవాలు



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

మోత్కూరు: ఈ నెల 14 నుంచి ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు ఆదివారం ముగిశాయి. వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా అగ్నిమాపక కేంద్రం ఆవరణలో అమరులైన అగ్నిమాపక సిబ్బందికి నివాళులర్పించారు. ఫైర్ స్టేషన్ అధికారి ఆర్.భీముడు మాట్లాడుతూ అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా వారం రోజుల పాటు అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించినట్లు అగ్ని ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రమాదాలు సంబవించినప్పుడు అగ్నిమాపక సిబ్బందికి ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎస్.రామచంద్రం, జి.వెంకటేశ్వర్లు, సి.హెచ్.జితేందర్, అమరేందర్‌రెడ్డి, బి.రవీందర్‌నాయక్, కె.నారాయణ, ప్రభుజ్యోతి, నవీన్, అంజయ్య, సిద్దిక్, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

- వేసవిలో వెంటాడుతున్న దొంగల భయం
- అప్రమత్తతతో చోరీలకు అడ్డుకట్ట
- ప్రజలకు పోలీసుల సూచనలు

దొంగలతో జర జాగ్రత్త



రామన్నపేట : ప్రతి ఏటా వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరుగుతుంటాయి. వేసవి సెలవులు కావడంతో చాలా మంది సొంతూర్లకు, విహార యాత్రలు, తీర్థయాత్రలకు వెళ్తుంటారు. వేసవిలో ఉక్కపోతకు ప్రజలు ఆరుబయట నిద్రిస్తుంటారు. ఇదే అదునుగా దొంగలు రెచ్చిపోతారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటే దొంగతనాలను అరికట్టవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. వేసవిలో దొంగతనాలు అధికంగా జరిగే అవకాశం ఉండడంతో పోలీసులు కూడా గస్తీ పెంచారు. దొంగల బారి నుంచి కాపాడుకునేందుకు చేపట్టాల్సిన చర్యలపై గ్రామాల్లో మైకుల ద్వారా ప్రచారం చేస్తున్నారు. కళాజాత బృందాల ద్వారా ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

పోలీసుల సూచనలు

- రాత్రి సమయాల్లో ఆరుబయట నిద్రించేవారు విలువైన ఆభరణాలు ధరించకూడదు. ఇంటి లోపల కనీసం ఒక్కరైనా పడుకునేటట్లు చూసుకోవాలి.
- ఊరికి లేదా టూర్లకు వెళ్లిన సమయంలో విలువైన వస్తువులు, ఆభరణాలు, నగదును ఇంటిలో ఉంచరాదు. బ్యాంక్ లాకర్లు, భద్రమైన చోట దాచుకోవడం మంచిది. అప్పుడప్పుడు ఇంటిపక్కల వారికి ఫోన్‌చేసి భద్రతా వివరాలు తెలుసుకోవాలి.
- బీరువా తాళం చెవులను బీరువాపైన, పరుపుల కింద, పోపుడబ్బాలలో కాకుండా సురక్షితమైన ప్రదేశాల్లో దాచుకోవాలి.
- ఇంటిలోపల బయట లైట్లు వేసి పెట్టాలి. బయటి గేటుకు లోపలి నుంచి తాళం వేయాలి.
- పాలవాడిని, పేపర్‌బోయ్‌ను రావొద్దని చెప్పాలి. నమ్మకమైన వారిని మాత్రమే వాచ్‌మెన్‌గా ఎంచుకోవాలి.
- సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుని డీవీఆర్‌ను రహస్య ప్రదేశంలో భద్రపరచాలి. మొబైల్ యాప్ ద్వారా అనుమానాస్పద కదలికలను గుర్తిస్తే పక్కింటి వారిని పోలీసులను అప్రమత్తం చేయాలి.
- టూర్ వివరాలను సోషల్‌మీడియాలో షేర్ చేయకూడదు.
- వాహనాలను ఇంటి కాంపౌండ్ లోపల పార్క్ చేసి తాళం చెవిని వెంట తీసుకెళ్లాలి.
- మహిళలు ఒంటరిగా బయటకు వెళ్లినప్పుడు, ఇంటి ముగ్గు వేస్తున్నప్పుడు మెడ చుట్టూ కొంగు లేదా స్కార్ఫ్ కప్పుకోవాలి. అపరిచిత వ్యక్తులు దగ్గరగా వచ్చి మాట్లాడే ప్రయత్నం చేస్తే నిలువరించాలి.
- అపరిచిత వ్యక్తుల కదిలికలపైన అనుమానం వస్తే 100 లేదా 112 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలి.
- బ్యాంకు అకౌంట్, ఏటీఎంకార్డు, ఓటీపీ వివరాలను ఎవరికీ చెప్పొద్దు.

చోరీల నియంత్రణకు చర్యలు



వేసవిలో చోరీల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. వీధుల్లో ఎవరైనా అనుమానితులు కనిపిస్తే వెంటనే పోలీసులకు తెలిపాలి. దొంగతనాలను అరికట్టడానికి, సైబర్ మోసాలకు బలికాకుండా ఉండాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత వ్యక్తుల కదలికలను పోలీసులకు తెలియజేయాలి. సీసీకెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే దొంగతనాలు జరుగకుండా నివారించొచ్చు.

– పి.మల్లయ్య ఎస్‌ఐ రామన్నపేట

ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారు

- మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, పక్కన భిక్షమయ్యగౌడ్, రామచంద్రారెడ్డి

బొమ్మలరామారం : ప్రజలు కేసీఆర్ పాలన కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత అన్నారు. మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలో ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభ సన్నాహక సమావేశంలో మాజీ ఎంఎల్‌ఏ బూడిద భిక్షమయ్యగౌడ్‌తో కలసి పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయని కాంగ్రెస్‌ను ఇంటికి పంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ప్రజా వ్యతిరేకత మూటకట్టుకున్న ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందన్నారు. పూర్తి స్థాయిలో రుణమాఫీ చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందన్నారు. ఈ నెల 27 వరంగల్‌లో నిర్వహించనున్న బీఆర్ఎస్ రజోతోత్సవ సభకు పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ గూదే బాల్ నర్సింహ్మ, మండల అధ్యక్షుడు పోలగాని వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి, మన్నె శ్రీధర్, ప్యారారం రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మోత్కూరు : ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, పట్టణ అధ్యక్షుడు జంగ శ్రీను అన్నారు. మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని అనాజీపురంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రజతోత్సవ సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, నాయకులు రాంపాక నాగయ్య, కొల్లు శంకర్, నిమ్మల సత్యనారాయణ, సంతోష్‌రెడ్డి, నర్సయ్య, ఉప్పల యాదయ్య, చుక్క కృష్ణ, వెంకన్న, చంద్రమౌళి, రమేష్, వీరపెద్దులు, కూరెళ్ల పరమేష్, కూరెళ్ల సైదులు, ఇంద్రశేఖర్, అశోక్, రమేష్, బందెల శ్రీను, నర్సింహ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

గుండాల: మండలంలోని సీతారాంపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004– 05బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నర్సింహ రెడ్డి, ఉపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి అరవిందరాయుడు, సైదానాయక్, దీనయ్య, మధుసూదన్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్ర పటాలకు పాలాభిషేకం



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాలనీవాసులు

మోత్కూరు : రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మున్సిపల్ కేంద్రంలోని వడ్డెర కాలనీలో ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గుర్రం లక్ష్మినర్సింహా రెడ్డి, పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మందుల సురేష్, పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను, కూరెళ్ల రాములు, బందెల రవి, గొలుసుల సోమయ్య, గొలుసుల దుర్గయ్య, ఆలకుంట్ల రాజు, ఆలకుంట్ల సమ్మయ్య, పరశురాములు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి



వలిగొండ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న పాడి రైతులు

భువనగిరి : ఈ నెల 24న ఆలేరులో జరగనున్న పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాటూరి బాలరాజు అన్నారు. ఆదివారం మండలంలోని నమాత్‌పల్లి గ్రామంలోని పాల సంఘం వద్ద రైతులతో కలిసి సదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. పాల రైతులకు ప్రభుత్వం గ్రాట్స్ ఇచ్చి ఆదుకోవాలన్నారు. పాల రైతులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మధర్ డైరీ చైర్మన్ గ్రాంతికుమార్,మాజీ చైర్మన్ ఎల్లంల వెంకటేశం,మాజీ చైర్మన్‌గోర్ల జంగయ్య, జిట్ట రవీందర్‌రెడ్డి,బత్తిని వెంకటేశం,కంబాలపల్లి జంగయ్య,దశరథ, నర్సింహ, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : ఈ నెల 24న ఆలేరులో నిర్వహించనున్న పాల రైతుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు అన్నారు. మండలంలోని కేర్చుపెల్లి (మధిర వీర్లగడ్డ)లో ఆదివారం రాష్ట్రస్థాయి సదస్సుకు సంబంధించిన పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పాడి రైతుల సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న బకాయి బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఇన్సెంటివ్ చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కందడి సత్తిరెడ్డి, కందుకట్ల సాయి రెడ్డి, దయ్యాల మల్లేశం, దయ్యాల సత్యరాములు, లోడ యాదయ్య, క్లాం కృష్ణారెడ్డి, కందడి నర్సిరెడ్డి, గుండు బాల్ రెడ్డి, దయ్యాల బుచ్చయ్య, ఏనుగు సత్తిరెడ్డి, ఉంగరాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న చామల భానుచందర్‌రెడ్డి

మోటకొండూర్ : యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యూకేషన్ ఎండీ, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చామల భానుచందర్‌రెడ్డి, హైకోర్టు న్యాయవాది సామ రాజేందర్‌రెడ్డి, చామల ఉదయ్‌చందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో మోటకొండూర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీని వారు ప్రారంభించి మాట్లాడారు. క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో చామల సురేష్‌రెడ్డి, కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్, శీల మహేష్, బీమార్జున్, బాల్ద మనోజ్, బొజ్జ అవినాష్ పలువురు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండ



ఆహ్వాన పత్రిక అందజేస్తున్న సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు

ఆత్మకూరు (ఎం) : గ్రామీణ వైద్యులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి వచ్చిన వారిని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సభ్యులు కలిసి సంఘం 8వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఉపేందర్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, బత్తిని ఉప్పలయ్య, వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగ శ్రీనివాస్, కార్యదర్శి అంబటి రవి కిరణ్, నరేందర్, అచ్చయ్య, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలి

వలిగొండ : ప్రభుత్వం నాయీ బ్రాహ్మణులను ఆదుకోవాలని నాయీ బ్రాహ్మణుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల బిక్షం అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ నాయి బ్రాహ్మణులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి రూ. 500 కోట్లు నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాగెల్లి వలి, ఒతిరు పతయ్య, నాగెల్లి రాములు, నాగెల్లి పాండు, కృష్ణ, నగేష్, దయాకర్ పాల్గొన్నారు.

పంజాల అమృతమ్మకు నివాళి

గుండాల : మండలంలోని సుద్దాల గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ పంజాల వెంకటేశ్వర్లు తల్లి పంజాల అమృతమ్మ ఆదివారం మృతి చెందారు. ఆమె మృతదేహంపై ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే భిక్షమయ్య గౌడ్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి వెంట మాజీ ప్రజా ప్రతినిధులు మందడి రామకృష్ణారెడ్డి, మహేశ్వరం మహేందర్‌రెడ్డి, సంగి బాలకృష్ణ, సంగి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని సీతావానిగూడెం, నారాయణగిరి, మద్దివానిగూడెం, ముక్తాపూర్, మండలంలోని గౌస్‌కొండ, శివారెడ్డిగూడెం, ఇంద్రియాల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. అలాగే వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి గ్రామాల్లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను చౌటుప్పల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్‌చైర్మన్ ఇంద్రాసేనారెడ్డి ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు కూసుకుంట్ల కొండల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రారెడ్డి, వ్యవసాయ మార్కెట్‌కమిటీ డైరెక్టర్లు కుక్క దానయ్య, మద్ది అంజిరెడ్డి, సుర్వి వెంకటేశ్‌గౌడ్, మర్రి రాజిరెడ్డి, ఏపీఎం నీరజ, నాయకులు భారత లవకుమార్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, తోట శ్రీనివాస్, పక్కీరు నర్సిరెడ్డి, అంబరీష్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, దారెడ్డి వేణురెడ్డి, బండారు ప్రకాశ్ రెడ్డి, ఉపునూతుల వెంకటేశం, వారాల రాంచంద్రారెడ్డి, బండి కృష్ణ, నోముల మాధవరెడ్డి, లింగస్వామి, బద్దం రాజేశ్వర్, సాయి, బొడిగె శంకరయ్య, జింక జంగయ్య, శివ, మేకల రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గీత కార్మికులను బహిష్కరించిన వారిని శిక్షించాలి



నిరసన తెలుపుతున్న కల్లు గీత కార్మిక సంఘం నాయకులు

రామన్నపేట: నిజామాబాద్ జిల్లా తాళ్లరాంపూర్ గ్రామంలో గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేస్తూ కల్లు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొండ్లపల్లి బాలరాజు, మండల అధ్యక్షుడు ఎర్ర రవీందర్ మాట్లాడుతూ గౌడ కులస్తులను ఆలయంలోకి రాకుండా, గ్రామంలో సాంఘిక బహిష్కరణ చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కునూరు మల్లేశం, లెనిన్, సత్యం, లింగస్వామి, నర్సింహ, మీనయ్య, గణేష్, మల్లయ్య, లింగయ్య, శంకరయ్య పాల్గొన్నారు.

డ్రగ్స్, గంజాయి సరఫరాపై కఠినంగా వ్యవహరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న స్కైలాబ్ బాబు

వలిగొండ : డ్రగ్స్, గంజాయి సరఫరాపై కఠినంగా వ్యవహరించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు అన్నారు. ఆదివారం డీవైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి, మత్తు పదార్థాల బెట్టింగ్ యాప్స్‌ను నిర్మూలించాలని చేపట్టిన సైకిల్ యాత్ర ఆదివారం మండలంలోని కేర్చుపెల్లి, వెలువర్తి, వలిగొండ గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి సరఫరా చేస్తున్న వారిని కఠినంగా శిక్షించేందుకు పోలీసులకు ప్రత్యేక అధికారాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమకంలో డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి, కొమ్మిడి లక్ష్మారెడ్డి, శీలం స్వామి, జిల్లా కార్యదర్శి బత్తిని రవీందర్ గౌడ్, దుబ్బ లింగం,సాయిని యాదగిరి, కందడి సత్తిరెడ్డి, వాకిటి వెంకటరెడ్డి, మెరుగు వెంకటేశం, శీలం ఇందిరా, కవిడే సురేష్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న బొడ్డుగూడెం కళాకారుల ప్రదర్శన

మోత్కూరు : మైత్రి క్రియేటర్స్ సమర్పణలో హాఈజ్ రైట్ అనే లఘు చిత్రాన్ని హైదరాబాద్ రవీంద్రభారతిలో అడ్డగూడూరు మండలం బొడ్డుగూడేనికి చెందిన కళాకారులు ప్రదర్శించారు. తెలంగాణ భాష, సాంస్కృతిక సహకారంతో సినీ వారం అనే కార్యక్రమం ప్రారంభంతో శనివారం చిత్ర ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, వాటిని ఎదుర్కొనేందుకే మానవ హక్కులను కల్పించారని, వాటిని ఆధారంగా చేసుకొని ఈ సినిమాను అద్భుతంగా చిత్రీకరించరాని పేర్కొన్నారు. డైరెక్టర్ రేఖల సుధాకర్, నటీనటులు భగ్గు శివకుమార్, బిందు, లక్కి, జోషిక, మనం స్వాతి, రవి, రూపన్, జక్కుల కన్న, నీలం నరేష్, రాంపెల్లి రమేష్, శీలం ఆజాద్‌ఫ్యామిలీ చక్కగా నటించారని కొనియాడారు. మ్యూజిక్ డైరెక్టర్‌గా పవన్‌కుమార్, నిర్మాతలుగా మైథిలి విజయ్, చుక్కా సందీప్‌లు వ్యవహరించారు.

చిన్నారులకు ఆర్థిక చేయూత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని కొండగడప గ్రామానికి చెందిన గోలి పిచ్చమ్మ ఇటీవల మృతి చెందింది. ఆమె సంరక్షణలో పెరుగుతున్న ఆమె కుమారుడి పిల్లలకు గోలి నర్సింహ స్నేహితులు అండగా నిలిచారు. మిత్రుల వాట్సాప్ గ్రూప్ ద్వారా సేకరించిన రూ.23,700లను పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆదివారం డిపాజిట్ పత్రాలను చిన్నారులకు అందజేశారు.



ఫిక్స్‌డ్ డిపాజిట్ పత్రాలను అందజేస్తున్న స్నేహితుల బృందం

నూతన లేబర్‌కోడ్లు రద్దుచేయాలి

మోత్కూరు : కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేషం అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం సీఐటీయూ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సుమారు 29కి పైగా ఉన్న కార్మిక చట్టాలను రద్దు చేశారన్నారు. కార్మికులకు వ్యతిరేకంగా నూతనంగా లేబర్ కోడ్‌లను తీసుకొచ్చారని విమర్శించారు. దేశ వ్యాప్తంగా ఉన్న సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు కూరెళ్ల నర్సింహను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొరిగె సోములు, మండల కన్వీనర్ సామ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్.కె.శ్రీను, నాయకులు కొంగరి మల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరకులు పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రానికి చెందిన చిందం ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. వంశరాజ్ సంక్షేమ సంఘం పట్టణ గౌరవ అధ్యక్షుడు ఇటికల జంగయ్య ఆదివారం మృతురాలి కుటుంబానికి రూ.15వేల నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు చిందం పాండు, నాగేశ్, చిందం స్వామి, శేఖర్, ఒంటెద్దు వీరస్వామి, వెంకటేశం పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

రామన్నపేట: యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేటలో నిర్వహించిన ఆర్పీఎల్ సీజన్–3 క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఆదివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత మాదవ ద్రవ్యాలకు బానిసలు కావొద్దని సూచించారు. కార్యక్రమంలో గంగుల రాజిరెడ్డి, గోదాసు పృథ్వీరాజ్ పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, గంగుల వెంకట్‌రాజీరెడ్డి, జినుకల ప్రభాకర్, గోదాసు శిరీష, రేహాన్, జమీరుద్దిన్, రామిని రమేష్, అక్రమ్ పాల్గొన్నారు.

శరవేగంగా భవన నిర్మాణ పనులు



నిర్మాణంలో ఉన్న మున్సిపల్ భవనం

- రూ.4కోట్ల వ్యయంతో మున్సిపల్ భవన నిర్మాణం
- జీ ప్లప్ టూ అంతస్తుల్లో సాగుతున్న పనులు
- అధికారులు, ప్రజలకు తీరనున్న ఇబ్బందులు

మోత్కూరు : మున్సిపాలిటీలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ భవన పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ కింద రూ.4కోట్ల నిధులు మున్సిపల్ భవన నిర్మాణం కోసం మంజూరు చేసింది. ప్రభుత్వ విశ్రాంతి భవనం ఆవరణలో సుమారు 26గుంటల భూమిని మున్సిపల్ భవన నిర్మాణం కోసం కేటాయించారు. అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ 2023 సెప్టెంబర్‌లో భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. రాజ్‌వీర్ ఫర్మ్ కాంట్రాక్ట్ దక్కించుకుని భవన నిర్మాణం పనులను చేపట్టారు. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగంలో భవన నిర్మాణం పనులను పర్యవేక్షిస్తున్నారు. జీ ప్లస్ టూ భవన నిర్మాణంలో భాగంగా రెండంతస్తుల భవన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. నిధుల కొరతతో కొద్దిరోజులు పనులు నిలిచి పోగా ఇటీవల నిధులు మంజూరు కావడంతో పక్షం రోజులుగా భవన నిర్మాణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

పనులను పర్యవేక్షిస్తున్నాం



నూతన భవన నిర్మాణం పనులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు ఇటీవల నిర్మాణం పనులను పరిశీలించారు. టెండర్ ఒప్పందం ప్రకారం సకాలంలో భవన నిర్మాణం పనులను పూర్తయ్యే విధంగా చూస్తున్నాం.

– కె.సతీష్‌కుమార్, కమిషనర్

అన్ని హంగులతో..

ఆధునాతన హంగులతో భవనాన్ని నిర్మిస్తున్నారు. జీ ప్లస్ టూ అంతస్తులో గ్రౌండ్ ఫ్లోర్‌లో చైర్మన్, కమిషనర్ చాంబర్‌లు, సిబ్బందికి సంబంధించి నాలుగు సెక్షన్ గదులు ఉంటాయి. ఫస్ట్ ఫ్లోర్‌లో కౌన్సిల్ ఆల్ మరికొన్ని సిబ్బంది గదులు ఉంటాయి. ప్రతి అంతస్తుకు, సిబ్బందికి తగ్గ మరుగుదొడ్లు, మూత్రశాలలు నిర్మించనున్నారు. అతిథుల విశ్రాంతి కోసం పెంట్‌హౌస్‌ను నిర్మించనున్నారు. ఇటీవల పబ్లిక్ హెల్త్ ఎస్ఈ వెంకటేశ్వర్లు మున్సిపల్ భవన నిర్మాణం పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్లను ఆదేశించారు.